GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 374 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 23-07-2025 | పేజీలు : 3

# కాంట్రాక్ట్ డ్రైవర్ల క్రమబద్ధీకరణ



- వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3
- నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి
- టీటీడీ బోర్డు సమావేశం

**టి మీడియా, జులై 22, తిరుమల :**

తిరుమలలోని అన్నమయ్య భవనంలో టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు మీడియాకు వెల్లడించారు. ఒంటిమిట్ట రామాలయంలో పూర్తిస్థాయి అన్నప్రసాద వితరణకు రూ.4.35 కోట్లు కేటాయిస్తున్నట్లు బీఆర్ నాయుడు పేర్కొన్నారు. ఆగస్టు నుంచి అక్కడ మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామని చెప్పారు.తిరుమలలో రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మించాలని నిర్ణయించినట్లు బీఆర్? నాయుడు తెలిపారు. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా పరిపాలనా భవనం నిర్మించాలని నిర్ణయించామన్నారు.

**కాంట్రాక్ట్ డ్రైవర్ల క్రమబద్ధీకరణ**

శ్రీవారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఎక్కువ సమయం వేచి ఉండకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలిపిరి, శ్రీవారి మెట్టు నడకమార్గంలో వచ్చేవారికి మెరుగైన వసతులు కల్పిస్తామని చెప్పారు. చక్రతీర్థం, శిలాతోరణం సమగ్రాభివృద్ధికి ఆర్కిటెక్చరల్ కన్సల్టెన్సీ నియామకంపై చర్చించామని వివరించారు.వసతి గదుల కోసం వేచి ఉండేవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం చర్యలు చేపడతాం. టీటీడీ తరఫున దేవాలయాల విస్తరణపై ఆలోచనలు చేస్తున్నాం. శ్రీవారి సేవకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకొస్తున్నాం. డిజిటల్, సామాజిక మాధ్యమాల ద్వారా భక్తులకు జరిగే మోసాలను నివారించే అంశంపై చర్చించాం. తిరుమల తిరుపతి దేవస్థానంలో 142 మంది కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయించాం' అని ఈఓ శ్యామలరావు వెల్లడించారు. తిరుమలలో భక్తులు వేచి ఉండేందుకు అనువైన నిర్మాణాలు ఎలా చేయాలనే దానిపై కన్సల్టెన్సీ నియామకం చేపడతామని శ్యామలరావు తెలిపారు. నూతనంగా 700 మంది వేదపారాయణదారులకు ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామని చెప్పారు. దేవాదాయశాఖ సిఫార్సు ప్రకారం 600 మందికి నిరుద్యోగభృతి కింద నెలకు రూ.3 వేలు అందిస్తామని పేర్కొన్నారు ఎస్సీ, ఎస్టీ వెనకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు విడుదల చేస్తామని తెలియజేశారు.కడపలో వేల సంవత్సరాల చరిత్ర గల శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయనున్నట్లు శ్యామలరావు వివరించారు. సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నిర్మించిన 320 దేవాలయాలకు రూ.79.82 లక్షలతో మైక్ సెట్లను ఉచితంగా అందించాలని నిర్ణయించామని చెప్పారు. ఇందుకుగాను ఒక్కో మైక్ సెట్ ఖర్చు రూ.25 వేలు ఉంటుందని శ్యామలరావు పేర్కొన్నారు. మరోవైపు ప్రవాసాంధ్రులకు తిరుమల తిరుపతి దేవస్థానం శుభవార్త చెప్పింది.

ఇకపై వారికి సులభంగా శ్రీవారి దర్శనం లభించనుంది. వారికి వీఐపీ బ్రేక్ దర్శన కోటాను 10 నుంచి 100కు పెంచారు. రోజూ వంద బ్రేక్ దర్శన టికెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే శ్రీవారి దర్శనానికి వచ్చే ప్రవాసాంధ్రులు ముందుగా ఏపీఎన్ఆర్టీఎస్ వెబ్సైట్ https://apnrts.ap.gov.in లోకి వెళ్లి సభ్యత్వం నమోదు చేసుకోవాలి. ఇది పూర్తిగా ఉచితంగా ఉంటుంది. ఇందుకోసం తాము ఉంటున్న దేశాల వీసాలు, వర్క్ పర్మిట్ల వివరాలను నమోదు చేయాలి. అనంతరం వెబ్సైట్లో శ్రీవారి దర్శనానికి సంబంధించి మూడు స్లాట్లు కన్పిస్తాయి. అందులో ఒక స్లాట్ బుక్ చేసుకోవాలి. ఆ రోజు పరిస్థితులను బట్టి టీటీడీ టికెట్లను కేటాయిస్తుంది.

# మద్యం మాఫియా మాయాజాలం

- రూ.5వేలకు ఆధార్, పాన్
- పేదల పేరిట డొల్ల కంపెనీలు




**టి మీడియా, జులై 22, అమరావతి బ్యూరో:**

డిస్టిలరీలు, మద్యం సరఫరాదారుల నుంచి కొల్లగొట్టిన ముడుపుల సొమ్మును మళ్లించేందుకు మద్యం మాఫియా వేయని ఎత్తుగడ లేదు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన పేదలకు రూ.5000 చొప్పున ఇచ్చి ఆధార్, పాన్కార్డులను కొనుగోలు చేసింది. వారినే డైరెక్టర్లుగా పెట్టి 17 డొల్ల కంపెనీలను సృష్టించింది. వాటిద్వారా భారీ ఎత్తున నిధులు మళ్లించింది. తామే డైరెక్టర్లమనే విషయమే ఆ పేదలకు తెలియదు. సిట్ పరిశీలన ఇవన్నీ బయటపడ్డాయి.నందలాల్ మాన్షన్, ఫ్లాట్ 02, చంపాగల్లీ, కల్బాదేవి, ముంబయి ఈ చిరునామాతో క్రిపటి ఎంటర్ప్రైజెస్, మలిస్కా గోల్డ్ అండ్ జ్యుయలరీ, న్యూమౌంట్ గోల్డ్ అండ్ జ్యుయలరీ, ఓల్విక్ మల్టీ వెంచర్, కేరాజ్ ఎంటర్ప్రైజెస్, విశాల్ ఎంటర్ప్రైజెస్ ఏర్పాటైనట్లు బయటపడింది. ఆ ఫ్లాట్ యజమాని పేరు రమేశ్ జైన్. అక్కడకు సిట్ బృందం వెళ్లి పరిశీలించగా తాను ఫ్లాట్ను ఎవరికీ అద్దెకు ఇవ్వలేదని, ఆ కంపెనీలు తన ఫ్లాట్లో లేవని రమేశ్ జైన్ చెప్పారు. మంత్రి బిల్డింగ్, కల్బాదేవి, ముంబయి ఈ చిరునామాతో క్రేజ్కింగ్ ఎంటర్ప్రైజెస్, కియాలైట్ మల్టీ వెంచర్స్, ట్రిఫెర్ ఎంటర్ప్రైజెస్ను కొందరు నెలకొల్పారు. తన ఫ్లాట్ను ఎవరికీ అద్దెకు కానీ, లీజుకు కానీ ఇవ్వలేదని యజమాని ప్రదీప్ పోర్వాల్ సిట్కు తెలిపారు.

**ఆ చిరునామాలో కార్యాలయమే లేదు**

బ్రైట్స్టార్ మల్టీ వెంచర్స్ అనే సంస్థను ముంబయిలోని కల్బాదేవి ప్రాంతంలోనే ఏర్పాటు చేసినట్లు చూపినా చిరునామా దొరకలేదు. విక్సో ఎంటర్ప్రైజెస్ థానెలోని సిద్ధార్థ టవర్స్ పేరుతో నమోదైంది. ఆ చిరునామాలో కార్యాలయమే లేదు. పారాక్స్ ఎంటర్ప్రైజెస్ సంస్థను ముంబయిలోని కనకియా రోడ్డులోని ప్రైంమాల్ షాప్ నంబరు 93 చిరునామాలో చూపారు. అక్కడ దాని జాడేలేదు. సియా ట్రేడింగ్, రాహి ఎంటర్ప్రైజెస్లూ ముంబయిలోనే నమోదయ్యాయి. ఆ చిరునామాల్లోని యజమానుల

మిగతా 3లో...

# రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా?

- కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు



**టి మీడియా, జులై22, ఢిల్లీ బ్యూరో:**

శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలని కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై అభిప్రాయాలు చెప్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈసందర్భంగా వ్యాఖ్యానించింది.రాజ్యాంగానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఈ విషయంలో సాయం చేయాలని అటార్నీ జనరల్?ను కోరుతున్నాం. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశాం. కేంద్రం తరఫున సొలిసిటర్? జనరల్? హాజరు కావాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం అందించాం. అన్ని స్థాయీ సంఘాలకు కూడా నోటీసులు జారీ చేశాం. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేశాం." అని సీజేఐ జస్టిస్? బీఆర్? గవాయ్?, జస్టిస్? సూర్యకాంత్, జస్టిస్? విక్రమ్? నాథ్?, జస్టిస్? పీఎస్? నరసింహం, జస్టిస్? ఏఎస్? చందూర్కర్? కూడిన ధర్మాసనం పేర్కొంది.శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్లో సుప్రీంకోర్టు చెప్పింది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తనకు రాజ్యాంగంలోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను సుప్రీంకోర్టును అడిగారు. ఈ అంశంపై విచారణకు షెడ్యూల్ను జులై 29న ఖరారు చేసి ఆగస్టులో విచారణ ప్రారంభించనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. 143(1) అధికరణం ప్రకారం ప్రజా ప్రయోజనంతో ముడిపడివున్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చుని, సుప్రీంకోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయవచ్చు.

**అసలేం జరిగిందంటే?**

తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్? ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవడం సరికాదని కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చింది. ఈ క్రమంలోనే 415 పేజీల తీర్పును వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం, రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో లేకుంటే తిప్పి పంపించడమో చేయాలని సూచించింది. ఒకవేళ బిల్లులను వెనక్కి తిప్పి పంపితే ఎందుకు ఎలా చేశారనే కారణాలు కూడా చెప్పాలని వ్యాఖ్యానించింది. అంతే కాకుండా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని రాష్ట్రాలకు చెప్పింది. గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని పేర్కొంది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అలాంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని తెలిపింది.



# భారీ వర్షాలు

- నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్
- వాతావరణశాఖ

**టి మీడియా, జులై 22, హైదరాబాద్ బ్యూరో::**

రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇవాళ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు డా.నాగరత్న తెలిపారు.

**ఆరెంజ్ హెచ్చరికలు జారీ**

ఇవాళ కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ సంచాలకులు డాక్టర్ నాగరత్న తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు

మిగతా 3లో...




# ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎలా

- నామినేటెడ్ సభ్యులు కూడా ఓటు

**టి మీడియా, జులై 22,ఢిల్లీ బ్యూరో :**

ఉపరాష్ట్రపతి ఎన్నికలో లోక్సభ, రాజ్యసభ సభ్యులు మాత్రమే పాల్గొంటారు. నామినేటెడ్ సభ్యులు కూడా ఓటు వేస్తారు. రాష్ట్రపతి ఎన్నికలో లోక్సభ, రాజ్యసభ సభ్యులు కాకుండా అన్ని రాష్ట్రాల శాసనసభల ఎమ్మెల్యేలు పాల్గొంటారు. ఉపరాష్ట్రపతి పదవికి ఉండాల్సిన అర్హతలు, ఈ పదవికి పోటీ చేసే విధానం వంటి విషయాల గురించి తెలుసుకుందాం..

భారత పౌరుడై ఉండాలివయసు 35 ఏళ్లు దాటి ఉండాలి.రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక అవ్వడానికి అవసరమైన అన్ని అర్హతలు కలిగి ఉండాలి.ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి రూ.15 వేల రూపాయలు డిపాజిట్గా చెల్లించాలి. ఎన్నికలో ఓడిపోతే, లేదా కనీస ఓట్లు రాకుంటే ఈ మొత్తం తిరిగి రాదు.

**ఎన్నికల ప్రక్రియ**

ఉపరాష్ట్రపతి కావాలంటే, అభ్యర్థి కనీసం 20 మంది ఎంపీల మద్దతు, మరో 20 మంది ఎంపీల ఆమోదం చూపాలి. ఆ వ్యక్తి ఏ సభలో సభ్యుడు కాకూడదు. ఒకవేళ సభలో సభ్యుడు అయితే, రాజీనామా చేయాలి.

**ఓటింగ్ పద్ధతి**

ఉపరాష్ట్రపతి ఎన్నికలో లోక్సభ, రాజ్యసభల ఎంపీలు పాల్గొంటారు. రాజ్యసభలోని 245 మంది

మిగతా 3లో...

# పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్లు..

- మొదటి దశలో జిహెచ్ఎంసీ పరిధిలో.. .
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**టి మీడియా, జులై 22, హైదరాబాద్ బ్యూరో**

గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితెలిపారు. పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటనే జిం3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో హౌసింగ్ అధికారులతోపాటు జిహెచ్ఎంసీ కమీషనర్, హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్గిరి మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లతో పట్టణాలలో ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్కే ఇండ్లపై సుదీర్ఘంగా సమీక్షించారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఇష్టపడడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్లలోకి పేదలు వెళ్లడం లేదని, ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని త్వరలో మొదటిదశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో గల 166 మురికివాడలలో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని , ఇంతవరకు హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడలలో సర్వే నిర్వహించి 25,501 కచ్చా ఇండ్లలో పేదలు ఉంటున్నట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. దీనిపై మరింత లోతైన పరిశీలన జరిపి ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, జిం3 పద్ధతిలో ఎన్నిఇందిరమ్మ ఇండ్లు నిర్మించవచ్చు అనే అంశాలపై ఈనెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో నియోజకవర్గానికి తొలి విడతగా ఇచ్చినట్లు 3,500 ఇండ్లకు బదులు పట్టణ నియోజకవర్గాల్లో జనాభాను దృష్టిలో పెట్టుకొని అదనంగా ఇండ్లను మంజూరు చేయాలని నిర్ణయించామని మంత్రిగారు తెలిపారు. . అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్ కేలను పూర్తిచేయాలని అలాగే వాటర్, కరెంట్, డ్రైనేజ్ వంటి కనీస వసతులను కల్పించి మిగిలిపోయిన 2 బిహెచ్ కే ఇండ్లను ఆగస్టు నెలాఖరులోగా కేటాయింపులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ విపి గౌతమ్, జిహెచ్ఎంసీ కమీషనర్ ఆర్వి కన్నన్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హౌసింగ్ కాలనీస్ ఇన్స్పెక్షన్ యాప్ను మంత్రి పొంగులేటి ప్రారంభించారు.

# ప్రాణాలు తీస్తున్న ప్రగతి రథం

- కొంతమంది ఉన్నతాధికారులు డ్రైవర్ల తీరుతో అప్రతిష్ఠ
- కిందపడి మృత్యువాత పడుతున్న ప్రయాణికులు



**టి మీడియా, జులై 22, హైదరాబాద్ బ్యూరో:**
రవాణాశాఖలోని ఉన్నతాధికారులు, కొంతమంది ఆర్టీసీ డ్రైవర్ల తీరు మాత్రం ఎంతవరకు మారడం లేదు. ర్యాష్ డ్రైవింగ్‌తో ఆర్టీసీ ప్రతిష్ఠ మసకబారుస్తూ ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. పెద్ద శబ్ధంతో హారన్ మోగిస్తూ ఇష్టానుసారం ఓవర్‌టేక్ చేయడం, అకస్మాతుగా నడిరోడ్డుపై బస్సును ఆపడం వంటి చర్యలతో నగరవాసులను బెంబేలెత్తుతున్నారు. ఆర్టీసీ బస్సుల ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఆరు నెలల్లో ఏకంగా 2,314 చలాన్లు ఉన్నాయంటే పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.మా నాన్న ఎ. రమేష్ ఈనెల 10న యాప్రాల్‌లో నడిచి వెళ్తుండగా అకస్మాత్తుగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు". పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితుడి కుమారుడు సాయికుమార్ వివరాలను పేర్కొన్నారు. స్పందించిన రాచకొండ సీపీ సుధీర్?బాబు వెంటనే సదరు డ్రైవరుపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

**నమోదైన కొన్ని ఘటనలు**
జులై 14న జగద్గిరిగుట్ట నుంచి కూకట్‌పల్లిలోని శ్రీజ అనే విద్యార్థిని కాలేజీ వెళ్లేందుకు కదులుతున్న బస్సు ఎక్కేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో అదుపు తప్పి బస్సు చక్రాల కింద పడి దురదృష్టవ శాత్తు మృతిచెందింది.ఆరు నెలల్లో బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆర్టీసీ బస్సులు ఢీకొని ఏకంగా ముగ్గురు మృతి చెందగా 15 మందికి గాయాల పాలయ్యారు.
ఒక్క శాతమే అంటున్నా ఆర్టీసీ బస్సు ప్రమాదాలు కేవలం ఒక్కశాతంలోపే అని ఉన్నతాధికారులు చెబుతున్నా, చిన్నా చితకా ప్రమాదాలకు లెక్కలోకి తీసుకోవడం లేదు. ఓవర్‌టేక్ చేసే సమయంలో ఇతర వాహనాలకు తగులుతూ వెళ్లడం వల్ల సైడ్ అద్దాలు, బంపర్‌లు ఊడిపడిపోవడం వంటివి ఘటనలు చాలానే ఉన్నాయి. వారంలో కనీసం నాలుగైదు ఫిర్యాదులైన ఆయా డిపోల పరిధిల్లో నమోదవుతున్నాయి.ఫ్రీలెఫ్ట్‌ల వద్ద బస్సులు నిలిపేయడం డ్రైవర్లకు పరిపాటిగా మారింది. అబిడ్స్?లోని ఎంజే మార్కెట్, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో ఇది నిత్యకృత్యంగా మారింది.సికింద్రాబాద్, నిమ్స్ హస్పిటల్, కూకట్‌పల్లి, హైటెక్‌సిటీ తదితర ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులను రోడ్డు మధ్యలో నిలిపేస్తుండటంతో బస్సు దిగిన ప్రయాణికులు ప్రమాదకరంగా రోడ్డు దాటాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**ఈవీ బస్సుల స్పీడు**
ఇటీవల ఎలక్ట్రిక్ బస్సులు నడిపే డ్రైవర్లు మితిమీరిన వేగంతో నడుపుతున్నారంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలోనూ ఈ తరహా ఫిర్యాదులు రాగా 15 రోజుల పాటు డ్రైవర్లకు మళ్లీ శిక్షణ ఇస్తామని సంబంధిత ఉన్నతాధికారులు ప్రకటించారు.

**పూర్తి కారణం డ్రైవర్లేనా**
ఈ బస్సు ప్రమాదాలు జరగడంలో పూర్తి బాధ్యత డ్రైవర్లదే అని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇప్పుడున్న ఆర్టీసీ బస్సుల్లో చాలా వరకు కాలం చెల్లినవే రోడ్లపై తిరుగుతూ ఉన్నాయి. వాటిని దాదాపు 20, 30 ఏళ్లు అయినా అలాగే వాడుతున్నారు. సరైన మెయింటెనెన్స్ లేకపోయినా, ఇంజిన్? కండీషన్? తప్పినా ఎంత మంచి డ్రైవర్? ఉన్నా ప్రమాదాలు ఖాయమే. పాత బస్సులను వీలైనంత త్వరగా తీసివేసి కొత్త బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్? చేస్తునే ఉన్నాయి. మహాలక్ష్మి పథకంతో ఆక్యుపెన్సీ రెషియో అమాంతం 90 శాతం దాటింది. నగరంలో కాలుష్యాన్ని తగ్గించడానికి పాత బస్సుల స్థానంలో కొత్త ఎలక్ట్రిక్? బస్సులు తీసుకువస్తున్నట్లు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్? పలుమార్లు చెప్పిన విషయం తెలిసిందే



# ఎంపీటీసీ, జడ్పీటిసి గెలుపుతో మండలం కైవసం

- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**టీ మీడియా, జులై 22, వనపర్తి బ్యూరో :**
బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ నారపరాజు రామచంద్ర రావు ఆదేశాల మేరకు మంగళవారం నాగవరం తండాలోని శ్రీనిధి బ్యాంకెట్ హాల్ లో మండల అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై మండల స్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది.మండల కార్యశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తూ పోటీ చేయబోయే అభ్యర్థుల ఎంపిక గెలుపు కోసమై అనుసరించాల్సిన ప్రణాళికను కార్యాశాలలో దిశా నిర్దేశంనరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడాలని ఓటరు మహాశయులను అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పాలనకు నిదర్శనమని కొనియాడారు.స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకతను మూడకట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఘోర పరాజయం చెందుతుందని జోస్యం చెప్పారు.బండారు కుమారస్వామి, రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి,పెద్దిరాజు, పోలేమోని బాలరాజ్, వాకిటి సుదర్శన్,పెద్దబూది రాజేందర్, కొత్త రాజేష్,కొమారి అంజి, కాట్రావత్ వెంకటేష్ నాయక్, లక్ష్మీ కాంత్ రెడ్డి, చిన్నయ్య యాదవ్,దేశినేని సత్యనారాయణ రావు,రాకేష్ రెడ్డి,వారాల సంపత్, మంద సోమన్న,చింతకాయల అంజి, తిరుమలేష్, లక్ష్మారెడ్డి, వెంకటేష్,మధుసూదన్ రెడ్డి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కల్సిన కాంగ్రెస్ నాయకులు

**టి మీడియా, జులై 22, పెబ్బేరు:**
హైదరాబాదులో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ గారు వారితో నూతి శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాముల యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు రాంపురం సహదేవుడు, విజయ్ గౌడు, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రంగా బాలికల ఉన్నత పాఠశాల

**టి మీడియా, జులై 22, పెబ్బేరు:**
మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వర్షం వస్తే బురద అవుతుందని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మంగళవారం 10 ట్రిప్పుల మట్టిని కొట్టించి లెవలింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, బుర్రమోని రాములు యాదవ్, మోతే రాములు, నేష నరసింహ్మా,గొల్ల వెంకట్ రాములు, బొజ్జలమ్మ, జానమ్మ, పాఠశాల ప్రిన్సిపాల్ ఉన్నారు.





## అభినందన పత్రం అందుకున్న శ్రీవాణి హై స్కూల్

**టీ మీడియా, జులై 22, ఆత్మకూర్ :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ వారు 21 జూన్ 2025న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ( ఎన్సిసి ) శ్రీ వాణి హై స్కూల్ ఆత్మకూర్ తమ పాఠశాల పిల్లలచే యోగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని, పాఠశాల ఎన్సిసి విద్యార్థులను అభినందిస్తూ అభినందన పత్రాన్ని అందించిన కేంద్ర సహాయ మంత్రి (ఐసీ), ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి వర్యులు ప్రతాప్రవ్ జాదవ్ గారిచే పాఠశాలకు వచ్చిన అభినందన పత్రాన్ని ఎన్.సి.సి ( ఎన్సిసి) ఉమ్మడి జిల్లా బృందంచే పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి లతా మేడమ్ మరియు గంగాధర్ గార్లకు మరియు పాఠశాల ఎన్ సి సి విద్యార్థులకు అందించడం జరిగినది. పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ఎన్ .సి.సి విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమానికి భారత ప్రభుత్వం నుంచి అభినందన పత్రము రావడము చాలా అభినందనీయమైన విషయమని పాఠశాల ప్రిన్సిపల్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## కబ్జా దారుల నుండి మమ్మల్ని కాపాడండి

- వినతి పత్రం అందజేసిన లబ్ధిదారులు

**టీ మీడియా, జులై 22, చిన్న చింతకుంట:**
చిన్నచింతకుంట మండలం ఎదులాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 1 లో ప్రభుత్వ భూమి 1 ఎకరా భూమిలో నీరు పేదలకు గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్పటి ఎమ్మార్వో కృష్ణయ్య 38 మంది లబ్ధిదారులకు అప్పటి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేతులమీదుగా ఇల్లా స్థలాల పట్టాల ప్రొసీడింగ్స్ కాపీలను ఇవ్వడం జరిగిందిప్రస్తుతం సర్వే నెంబర్ 1 స్థలం లో కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని రాళ్లు పాతడం జరిగింది ఈ విషయం మై స్థానిక ఎం ఆర్ ఓ ని కలిసి 38 లబ్ధిదారులకు నష్టం కలగకుండా వారికే ఇళ్ల స్థలాలు ఎదవిదిగా ఉండేటట్లు 38 మంది నిరుపేదలకు న్యాయం చెయ్యాలని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు.

# మున్సిపాలిటీలో అవినీతి జలగలు

- ప్రతి పనికి బహిరంగంగా వసూలు
- బర్త్ సర్టిఫికెట్‌కు రు.6000లు




**టీ మీడియా, జులై 22, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా లోని వనపర్తి మున్సిపాలిటీలో మున్సిపాలిటీ కి రావాల్సిన ఆదాయ వనరులు పక్కన పెట్టి ప్రభుత్వ నిబంధనలో ఉన్న లొసుగులను వారికి అనుకూలంగా మార్చుకొని అందిన కాడికి దోపిడీ చేస్తున్నారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం, శానిటేషన్, రెవెన్యూ విభాగాల్లో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడు తున్నారు. కార్యాలయంలో అవినీతి అక్రమాలు పెరిగాయని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నా జిల్లా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. పాలక మండలి లేకపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపం, మున్సిపల్ అధికారుల అవినీతి, అక్రమాలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. కార్యాలయంలో అధికారులు ఇష్టారాజ్యంగా పాలన చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల ద్వారా భారీగా డబ్బులు వసూలు చేసి అక్రమాలు పాల్పడుతున్నారు. ఉద్యోగం కన్నా పైరవీలపై మక్కువ చూపుతున్నారు . ప్రతి పనికి బహిరంగంగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు . అధికారులకు నగదు డబ్బులు ముడితేనే పనులు చేస్తున్నారు అని జి ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్యం, తాగునీరు సమస్యలు నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదు.పారిశుద్ధ్య పనులు కొన్ని వార్డుల్లోనే చేస్తున్నారు. వాణిజ్య భవనాల నిర్మాణం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు.టౌన్ ప్లానింగ్ అధికారులు అందిన కాడికి దోచుకుంటున్నారు. ప్రభుత్వం నిబంధనలో ఉన్న లొసుగులను ఆసరాగా తీసుకొని అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేస్తున్న వారి నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న రెవెన్యూ విభాగంలో ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్నారు. కొత్తగా నిర్మాణమైన ఇండ్లకు పనులు వేసే దగ్గర నుంచి రీవాల్యుయేషన్ పేరు మార్పులు, తదితర వాటికి అధికారులు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పనికి ఒక గడువు నిర్వహించిన అధికారులు ఇక్కడ అమలు చేయడం లేదు. రావాలసిన ఆదాయాన్ని సిబ్బంది పక్కదారి పట్టిస్తున్నారు. మ్యుటేషన్ కోసం రెవెన్యూలో భారీగా డబ్బులు వసూలు చేస్తున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. అవినీతికి కేంద్రంగా మున్సిపల్ కార్యాలయాలు మారిపోయాయి.



**పర్యవేక్షణ లోపం**
ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ సరిగా చేయకపోవడంతో మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడు తున్నారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, రికార్డులు పరిశీలన చేయకపోవడంతో అవినీతి ఆక్రమాలు పెరిగిపోతున్నాయి.తాజాగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేసే సాదిక్ బర్త్ సర్టిఫికెట్ కోసం మున్సిపాలిటీకి వచ్చిన ఒక వ్యక్తిని సర్టిఫికెట్ కోసం 6000/- ఇవ్వండి నీకు సర్టిఫికెట్ చేయిస్తానని లంచం అడిగాడు. లక్షల్లో జీతాలు తీసుకుంటు అవి సరిపోక ఈ విధంగా కూడా మున్సిపల్ సిబ్బంది ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. మున్సిపాలిటీలో డబ్బులు వసూలు చేసే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## దుకాణదారులకు జరిమానా

**టీ మీడియా, జులై 22, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపల్ కమిషనర్ అదేశాల మేరకు వనపర్తి పట్టణములోని ప్లాస్టిక్ రైడింగ్ చేయగా వివిధ షాపుల యందు ప్లాస్టిక్ కవర్లు లభించినందున అట్టి ప్లాస్టిక్ కవర్లను స్వాదినం చేసుకుంటూ షాపు యజమానులకు 13500/- రూ,లు పెనాల్టీ వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శివ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ సాయికృష్ణ , వార్డ్ ఆఫీసర్లు నితీష్ కుమార్, ఆఫీస్ సిబ్బంది భాను, ఆంజనేయులు పాల్గొన్నారు.



## ఆత్మవిశ్వాసానికి పట్టుదలకు ప్రతీక సింగిరెడ్డి.తారకమ్మ

**టీ మీడియా, జులై 22, వనపర్తి బ్యూరో :**
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాతృమూర్తి సింగిరెడ్డి. తారకమ్మ వర్ధంతి సందర్భంగా నిరంజన్ రెడ్డి ఆయన వ్యవసాయ క్షేత్రములో వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టుదలకు,ఆత్మవిశ్వాసానికి మారు పేరు తారకమ్మ అని కుటుంబ విలువలు కాపాడుతూ తమ బిడ్డలను ప్రయోజకులను చేసి సమాజసేవకు ఉపక్రమించిన వీరవనిత తారకమ్మ అని దశాబ్దాల కల తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన మాహా నాయకుడు నిరంజన్ రెడ్డి గారి మాతృమూర్తిగా వారు చరిత్రలో నిలిచిపోతారని బి.ఆర్.ఎస్ శ్రేణులు కొనియాడారు.నివాళులు అర్పించిన వారిలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస. రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, గంధం. పరంజ్యోతి మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## పారిశుధ్య కార్మికులకు సౌకర్యాలు కరువు

- దుస్తులు, చేతి గ్లౌజులు, బూట్లు మాస్కులు

**టీ మీడియా, జులై 22, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపాలిటీలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు కనీస సౌకర్యాలైన దుస్తులు, చేతి గ్లౌజులు, బూట్లు, మాస్కులు అందడం లేదు. మున్సిపల్ అధికారులు పారిశుధ్య కార్మికులను హీనంగా చూస్తున్నారు. పారిశుధ్య కార్మికులు అపరిశుభ్ర వాతావరణంలో పని చేస్తుంటారు. పారిశుధ్య కార్మికులు, దుస్తులు, చేతి గ్లౌజులు, బూట్లు, మాస్కులు లేకుండా పని చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వారు వ్యర్థాలను తీసివేసేటప్పుడు చేతుల ద్వారా వ్యాధులు సోకే అవకాశం ఉంది. దీనివల్ల ఆరోగ్యం పాడై శరీరానికి హాని కలిగిస్తుంది. సిబ్బందికి, ముఖ్యంగా పారిశుధ్య కార్మికులకు చేతి తొడుగులు వంటి రక్షణ పరికరాలు తప్పనిసరిగా మున్సిపల్ అధికారులు అందించాలి. మురికి పదార్థాలను చేతులతో తాకినప్పుడు, బ్యాక్టీరియా, వైరస్ లు లేదా ఇతర సూక్ష్మజీవుల ద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. చేతి తొడుగులు లేకుండా పారిశుధ్య కార్మికులు పనిచేస్తే, వారి చేతులు మురికి, సూక్ష్మజీవులతో నిండి పోతాయి, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. మున్సిపాలిటీలు తమ సిబ్బంది ఆరోగ్యం, భద్రతను నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాలి. చేతి తొడుగులు వంటి రక్షణ పరికరాలు అందించడం ద్వారా వారి ఆరోగ్యానికి భరోసా కల్పించాలి.

**యూనిఫామ్ ధరించాలి**
మున్సిపల్ కార్మికుల ఉదయం 5 గంటల నుంచి కాలనీలలో డ్యూటీలో పాల్గొంటారు. దీనివల్ల ఎవరు మున్సిపల్ కార్మికులు ఎవరు? దొంగలు ఎవరు అనే పరిస్థితి కాలనీ ప్రజలలో ఏర్పడింది. కావున మున్సిపల్ కమిషనర్ డ్యూటీలో పాల్గొనే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని ఆదేశాలు జారీ చేయాలి.



## కళాజాతాల ప్రదర్శన

**టీ మీడియా,జులై 22,గోదావరిఖని:**
వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాతాలప్రదర్శననిర్వహించి ,పరిసరాల పరిశుభ్రత,చెత్త రీ సైకిలింగ్ చేయడం,కుక్క కాటు బారిన పడకుండా కాపాడుకోవడం అంశాలపై అవగాహన కల్పించారు.అంతకుముందు మల్కాపూర్ రోడ్డులో ముళ్ళ చెట్లు,పొదలు తొలగించారు.విట్ఠల్ నగర్ లో మరుగుదొడ్డి పరిశీలించి, ఆవరణ పరిశుభ్రం చేయించారు.రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించగా,నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు,వార్డు అధికారులు,మెప్మా సిబ్బంది,ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ఇండియా విమానంలో మంటలు

- ప్రయాణికులు దిగుతున్న సమయంలో

**టి మీడియా, జులై 22,ఢిల్లీ బ్యూరో :**

హాంకాంగ్ నుంచి ఢిల్లీకి చేరుకున్న ఎయిర్?ఇండియాకు చెందిన ఎయిర్‌బస్-315 విమానంలో మంటలు చెలరేగాయి. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయిన కాసేపటికే ఈ ఘటన జరిగింది. విమానంలోని యాక్సిలరీ పవర్ యూనిట్-లో మంటలు చెలరేగాయని ఎయిరిండియా సంస్థ తెలిపింది. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేసింది. ప్రయాణికులు విమానం నుంచి దిగుతున్న సమయంలో సిబ్బంది మంటలను గుర్తించారని వెల్లడించింది. వెంటనే షట్‌డౌన్ చేశామని తెలిపింది. ప్రయాణికులు, క్రూ సిబ్బంది సురక్షితంగానే విమానాశ్రయంలోకి వెళ్లిపోయారని పేర్కొంది.2025 జులై 22న హాంకాంగ్ నుంచి ఢిల్లీకి ఎయిర్ ఇండియా ఏఐ 315 విమానం వచ్చింది. అయితే ల్యాండ్ అయిన కొద్ది సేపటికే సహాయ విద్యుత్ యూనిట్?(ఏపీయూ)లో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు దిగుతున్న సమయంలోనే ఇది జరిగింది. అయితే విమాన సిబ్బంది సహా ప్రయాణికులు ఎవరికీ ఎలాంటి హాని కలగలేదు. అందరూ సురక్షితంగా బయటకు వచ్చారు. కానీ, సిస్టమ్ డిజైన్ ప్రకారం, ఏపీయూ దానికదే ఆగిపోయింది" అని ఎయిర్ ఇండియా అధికార ప్రతినిధి ఓ ప్రకటన చేశారు. తదుపరి దర్యాప్తు కోసం సదరు విమానాన్ని నిలిపివేశామని, ప్రమాద ఘటన గురించి రెగ్యులేటర్?కు తెలియజేశామని ఆయన చెప్పారు. మరోవైపు నియంత్రణ అధికారులు కూడా సాంకేతిక మూల్యాంకనం, తనిఖీ చేయడం కోసం సదరు ఎయిర్ ఇండియా విమానాన్ని ఢిల్లీ విమానాశ్రయంలోనే నిలిపివేశారు.



**ఏపీయూ అంటే ఏమిటి?**

ఏపీయూ అనేది విమానం వెనుక భాగం వద్ద ఉండే ఒక చిన్న ఇంజిన్?. ప్రధాన ఇంజిన్?లు ఆఫ్?లో ఉన్నప్పుడు ప్రయాణికులు బోర్డింగ్? చేయడానికి, దిగడానికి లేదా విమానం గేట్ వద్ద నిలిపి ఉంచినప్పుడు ఇది అవసరమైన వ్యవస్థలకు ఇది శక్తిని ఇస్తుంది.

**బాంబు బెదిరింపులు- అంతా ఫేక్?**

మరోవైపు గుజరాత్? అహ్మదాబాద్?లోని సర్దార్ వల్లభ్ భాయ్? పటేల్? అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే ఈ బెదిరింపులు అన్నీ వట్టివేనని, విమానాశ్రయానికి ఎలాంటి ముప్పు లేదని అధికారులు తెలిపారు.

**దర్యాప్తుపై తప్పుడు వార్తలు**

మరోవైపు ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై దర్యాప్తు పూర్తికాకముందే వస్తున్న మీడియా కథనాలను అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్ పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్టీఎస్?బీ) తీవ్రంగా ఖండించింది. మీడియా సంస్థలు ప్రచురిస్తున్న వార్తలు అపరిపక్వ, ఊహాగానాలతో కూడి ఉన్నాయని ఎన్టీఎస్ బీ ఛైర్మన్ జెన్నిఫర్ హమెండీ ఎద్దేవా చేశారు. ప్రాథమిక దర్యాప్తు నివేదిక ఆధారంగా ఒక నిర్ణయానికి వచ్చేసేముందు ఆలోచించాలని మీడియా సంస్థలను విజ్ఞప్తి చేశారు. విమాన ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారిక ఫలితాల కోసం వేచి ఉండాలని ప్రజలను, మీడియాను కోరారు.ఎయిర్?ఇండియా విమానం కెప్టెనే ఇంధన స్విచ్?ను షట్ డౌన్ చేశారని అమెరికాకు చెందిన ఓ అంతర్జాతీయ పత్రిక ఇటీవలే ఓ కథనంలో పేర్కొంది. విమానం గాల్లో ఉండగా ఇంజిన్లు షట్ డౌన్ కావడం, ఆ తర్వాత చేసిన రికవరీ ప్రయత్నాలు విఫలం కావడం వల్లే ప్రమాదం జరిగిందని విమాన ప్రమాదంపై ఇటీవల ప్రాథమిక నివేదికను ఏఏఐబీ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో దర్యాప్తు పూర్తికాకముందే అమెరికా మీడియా దీనిపై కథనాన్ని రాసింది. అయితే దీనిని ఏఏఐబీ ఖండించింది. దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, దీనిపై ఒక నిర్ధరణకు రావడం తొందరపాటే అవుతుందని స్పష్టం చేసింది.



## మున్సిపల్ కార్యాలయంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

**టీ మీడియా, జూలై 22,మేడ్చల్:**

దుందిగల్ మున్సిపాలిటీ, మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ , మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహకారంతో కంటి, ఆరోగ్య పరీక్షల ఉచిత హెల్త్ క్యాంప్, స్వయం సహాయక సంఘాల వారు తయారుచేసిన ఎస్ హెచ్ జి ప్రొడక్ట్స్ నీ మెప్మా విభాగం వారు నిర్వహించినారు, ఇందులో భాగంగా మల్లారెడ్డి హాస్పిటల్ వారు స్వయం సహాయక మహిళా గ్రూపు సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి, కంటి పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినారు, అదేవిధంగా మహిళ సంఘాలసభ్యులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి మహిళ సంఘాల వారు తయారు చేసిన జ్యూట్ బ్యాగ్స్, లేడీస్ కావలసిన వస్తువులు, స్ట్రీట్ వెండర్స్ తయారుచేసిన తినుబండరాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను చేయడం జరిగింది, మహిళలు ప్రభుత్వ సహకారంతో వ్యాపారాలలో సైతం రాణిస్తూ మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని ప్రభుత్వం మహిళ సంఘాలకు అనేక విధాలుగా తోడ్పాటు అందిస్తుందని, మెప్మా సి ఓ మంజుల అన్నారు, కావున మహిళలు ఇంటి పనులతోనే కాకుండా ఉద్యోగ, ఉపాధి మార్గాలను ఎంచుకుని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సి ఓ మంజుల, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, ఆర్ పి లు, రాణి, మల్లేశ్వరి, అరుణ, నాగమణి, అది లక్ష్మి, మౌలా బి, మెప్మా సం ఘాల సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## కాళోజీ పార్కుతో ప్రజలకు ఆహ్లాద వాతావరణం

**టీ మీడియా, జులై 22, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 24వార్డును అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన గట్టు యాదవ్.కాళోజీ పార్కుతో ప్రజలకు ఆహ్లాద వాతావరణం. నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ ఆధ్వర్యములో వార్డులో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ మాట్లాడుతూ తన హయాములో 24వార్డు నందు పలు అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని అన్నారు.బండారు నగర్ నందు 50లక్షల రూపాయలతో కాళోజీ పార్క్ అందులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం ,2కోట్లతో స్పెషల్ ఫండ్స్ ద్వారా సి.సి రోడ్లు,ప్రాథమిక పాఠశాల పునరుద్ధరణ,మహిళా భవన్,వార్డులో నిస్సహాయులకు దాదాపు 220ఆసరా ఫించన్లు,రేషన్ కార్డులు,డ్రైనేజీలు,మంచినీరు,విద్యుత్తు వంటి మౌలిక వసతులు కల్పించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దినామని తెలిపారు.24వార్డులో హ్యాట్రిక్ విజయం బి.ఆర్.ఎస్ పార్టీదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం. తిరుమల్, బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్,తోట.బాలరాజు,రామ్ బాబు,రాములు, రఘు,నందిమల్ల.రమేష్, డాక్టర్.డ్యానియల్, యుగంధర్ రెడ్డి, మునికుమార్, బాలరాజు, నందమల్ల.సుబ్బు, అనప టి.రాము, ఏ.కె.పాషా, ఎం.డి.మహబూబ్, నందిమల్ల. రవి,బొడ్డుపల్లి.సతీష్, ఖాదర్భ తదితరులు ఉన్నారు.

## గాలిపోచమ్మ బోనాల పండుగ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, జూలై 22, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్, రావి నారాయణ రెడ్డి నగర్, గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గాలిపోచమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కి శాలువాతో సత్కారించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఎచ్ బుచ్చిరెడ్డి,నర్సింహా, డాన్ శ్రీను, గణపతి రాయుడు, రాజు, రావు రమేష్, శ్రీకాంత్, జి.వి రమేష్, శివ, సి. శంకర్, ఎస్. ఎల్లయ్య, లక్ష్మయ్య,పద్మా, అంజమ్మ, యం.లక్ష్మితో పాటు గాలిపోచమ్మ బస్తీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**టి మీడియా, జులై 22 ఆ,త్మకూరు :**



ఆత్మకూరు పోలీస్టేషన్ ఆ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్. ఈ సందర్భంగా పోలీసస్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు సిబ్బంది విధులను పరిశీలించి పలుసూచనలు చేశారు. ఆత్మకూరు పట్టణంలో ఎలాంటి గాంజాయి, గేమింగ్, బెట్టింగ్, గంబ్లింగ్ నిర్వహించకుండ సమాచారం సేకరిస్తూ రాత్రి వేళలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్క వార్డుకు, గ్రామానికి వీపిఓ ను కేటాయించి సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి సమాచారాన్ని రాబట్టాలన్నారు. పోలీసులకు గౌరవం వారి యొక్క యూనిఫామ్ అని, దానిని సక్రమంగా ధరిస్తూ విధులను ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, క్రమశిక్షణ సమయపాలనతో ఉండాలని సూచించారు. ప్రజలను పోలీసులు నిరంతరం కనిపిస్తూ ఎలాంటి సమస్యలకైనా నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకొని, సాధ్యమైనంత వాటిని పరిష్కరిస్తూ ప్రజలను పోలీసుల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. రాపట్టణాన్ని వివిధ భాగాలుగా విభజించి అధికారుల పర్యవేక్షణతో కేటాయించి కేసులను కేసుల దర్యాప్తును కేటాయించి ప్రతి ఒక్కరికి సమానమైన విధులు వచ్చే విధంగా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసి ఉంటూ విధులను విభజించుకొని కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు.గణేష్ ఉత్సవాలలో డిజే సౌండ్ మిక్సర్లు, ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా శబ్ద శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు మరియు ప్రజలు ప్రజాప్రతినిధులు షేర్ బ్యాండ్, సన్నాయి, డిల్లెం బల్లెం, కోలాటం, చెక్కభజన, పండరి భజన, ముత్య ప్రదర్శనలతో ఉత్సవాలు జరుపుకుంటూ శబ్దకాలుష్యాన్ని నివారిస్తూ దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో అందరూ భాగస్వాములు కావాలని ఎస్పీ అన్నారు.డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే ( బి ఎన్ ఎస్ ) 223, 280, 292, 293, 324, బి ఎన్ ఎస్ ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. ఈ నిషేదిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్లు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ, శివకుమార్, ఆత్మకూరు ఎస్సై, నరేందర్, ఆత్మకూరు శిక్షణ ఎస్సై, హిమబిందు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బిర్యానీ పెట్టించి, రూ.200 చేతికి

- మీ పిల్లలు జాగ్రత్త
- డ్రగ్స్ తరలించేందుకు విద్యార్థులు

**టి మీడియా, జులై 22, హైదరాబాద్ బ్యూరో:**



తల్లిదండ్రుల పర్యవేక్షణ కరవైన పిల్లలు వివిధ కారణాలతో ఇల్లొదిలొచ్చిన చిన్నారులు కేటుగాళ్ల చేతికి చిక్కి కటకటాలపాలవుతున్నారు. తెలిసీ తెలియని వయసులోనే నేరబాట పడుతున్నారు. దీనితో వారు యుక్త వయసులోకి వచ్చేసరికి పోలీసుల రికార్డుల్లో నేరస్థుల జాబితాలో చేరుతున్నారు. దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్?లతో సులువుగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడుతున్న కొంతమంది కేటుగాళ్లు, పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు నూతన మార్గాలను అన్వేషిస్తున్నారు. మైనర్లను పావులుగా మార్చుకుని చైన్, ఫోన్ స్నాచింగ్‌లు, పిక్ పాకెటింగ్?లు చేయిస్తున్నారు.

**రోజుకు రూ.200లు ఇచ్చి**

ఆరాంఘర్ పరిధిలో ఆటో ఎక్కిన ఓ బాలుడు జూ వద్ద దిగిపోయాడు. ఆ అబ్బాయితో పాటు దిగిన ఇద్దరు మహిళలు కొంతదూరం వెళ్లాక మెడలో గొలుసులు, ఫోన్లు మాయమైనట్లు గుర్తించారు. ఓ వ్యక్తి అతను చెప్పినట్లు చేస్తే రోజుకు రూ.200లు ఇచ్చి బిర్యానీ పెడతాడని, అందుకే చోరీలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బాలుడు ఒప్పుకొన్నాడు.సికింద్రాబాద్‌లో ముగ్గురు మొబైల్? ఫోన్? దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. వారికి సహకరిస్తున్న బాలుడిని జువెనైల్ హోంనకు తరలించారు. తండ్రి మరణించిన ఆ పిల్లాడు మెకానిక్ వద్ద పనిలో కుదిరాడు. అదే ప్రాంతంలో నివాసముంటున్న పాత నేరస్తుడు ఆ పిల్లవాడికి డబ్బు ఆశచూపాడు. రద్దీ ప్రాంతాల్లో సెల్?ఫోన్లు దొంగిలించి తీసుకురావాలని ఆదేశించాడు. ఆ అబ్బాయి ఇప్పటి వరకు 20కు పైగా ఫోన్లు కొట్టేసి అతడికి ఇచ్చాడు.

**బడికెళ్లే విద్యార్థులే ఏజెంట్లుగా**

బడికెళ్లే విద్యార్థులకు తినుబండారాలు, డబ్బు ఇస్తూ కొందరు గంజాయి ప్యాకెట్లు సరఫరా చేయిస్తున్నట్టు తాజాగా పోలీసులు గుర్తించారు. నగరంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులను గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చినట్టు సమాచారం. డ్రగ్స్ తరలించేందుకు విద్యార్థులనే ఏజెంట్లుగా చేసుకుని దందా సాగించడం ఆందోళన కలిగిస్తోందని పోలీసులు అంటున్నారు.

**దొంగతనాల్లో పిల్లలకు శిక్షణ**

బంజారాహిల్స్, సంతోశ్?నగర్, పేట్‌బషీర్‌బాద్, బోరబండ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు, బైక్?లు చోరీ చేస్తున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ముగ్గురు మైనర్లున్నారు. బైక్‌పై చక్కర్లు కొట్టొచ్చనే ఉద్దేశంతో చోరీలకు తెగబడుతున్నారు. అప్పటికే సెల్‌ఫోన్లు, బైకులు కాజేయడంలో ఆరితేరిన పాత నేరస్థులు వీరికి శిక్షణ ఇస్తున్నారు. అర్ధరాత్రి దాటాక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బైక్‌లకు తాళం ఎలా తీయాలో నేర్పిస్తున్నారు.జనం ఉన్న చోటులోనే సెల్?ఫోన్లు, మెడలో చైన్?లు ఎలా కొట్టేయాలో పాఠాలు నేర్పిస్తున్నారిని నగరానికి చెందిన పోలీసులు చెబుతున్నారు. ఎల్బీనగర్, చందానగర్, చాంద్రాయణగుట్ట, సికింద్రాబాద్, ఆసిఫ్‌నగర్, బోరబండ ప్రాంతాల్లో పిల్లలను అక్రమ కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్న పాత నేరస్థులు, రౌడీషీటర్లలో 10 మందిని గుర్తించినట్టు సమాచారం.

**మైనర్లతో నేరాలు చేయిస్తే కఠిన శిక్షలు**

మైనర్లను నేరాలకు పురిగొల్పితే కఠినంగా శిక్షించేందుకు కొత్త చట్టంలో వీలు కల్పించారని చాంద్రాయణగుట్ట ఏసీపీ ఎ.సుధాకర్ అన్నారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్?ఎస్) సెక్షన్ 95 ప్రకారం ఎవరైనా వ్యక్తులు, పాత నేరస్థులు చిన్న పిల్లలను(మైనర్లను) నేరాలకు పావులుగా ఉపయోగించడం, ఉసిగొల్పడం, ప్రోత్సహించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం శిక్షలు విధిస్తామని హెచ్చరించారు.

# భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి..)

చెప్పారు.ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం తీర ప్రాంతాల వెంబడి కొనసాగుతోంది. దీని ప్రభావం వల్ల రాబోయే రెండు, మూడు రోజులు తెలంగాణలో అతి భారీ వర్షాలు, భారీ వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తుంది. ఈరోజు రెడ్? అలర్ట్? జారీ చేయడం జరిగింది. రేపు ఎల్లో అలర్ట్, ఆ తర్వాత తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది" కె.నాగరత్న, సంచాలకులు, హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**పలు జిల్లాల్లో భారీ వర్షం**

పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై అక్కడక్కడా ట్రాఫిక్? జామ్? సమస్య తలెత్తింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరాఫరాను నిలిపివేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 7 సెంటి మీటర్ల వర్షపాతం నమోదైంది. సూర్యాపేట జిల్లాలోని మునగాల, నడిగూడెం, కోదాడ మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. రాబోయే రోజుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని హెచ్చరించింది. కుమురంభీం ఆసిఫాబాద్? 71.3 మిల్లీమీటర్లు, వరంగల్? 64, సంగారెడ్డి 61, మంచిర్యాల 52 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

**ఏకదాటిగా వర్షం**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో భారీ వర్షం కురిసింది. గంట పాటు ఏకదాటిగా కురిసిన భారీ వర్షానికి బీసీ కాలనీలోకి వరద నీరు మోకాలి లోతులో ప్రవహించింది. నేషనల్ హైవేపై భారీగా వరద నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బీసీ కాలనీలోని వాహనదారులు భయంతో తమ వాహనాలను ఎక్కడ మునిగిపోతాయోననిఎత్తైన ప్రదేశాలకు తీసుకువెళ్లారు. బీసీ కాలనీలో ఇది 5వ సారి కావడంతో కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

గతంలో గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కూడా సమస్య తీరలేదని వాపోతున్నారు. ప్రజా ప్రతినిధుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకుపోయిన వారు సైతం స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వరద నీరు నిల్వ ఉండకుండా పనులు చేయలేకపోయారు. పరిగి చుట్టుపక్కల గ్రామాల్లో భారీ వర్షానికి కొన్ని ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది.

**భాగ్యనగరంలో వర్షం**

హైదరాబాద్? నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం విస్తారంగా కురుస్తోంది. లక్డీకాపూల్, బషీర్‌బాగ్, కోఠీ, నారాయణగూడ, నాంపల్లి, అబిడ్స్, హిమాయత్‌నగర్, బేగంబజార్, రాయదుర్గం, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు :** పెబ్బేరు మండలం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి మనుమరాలి పుట్టిన రోజు వేడుకలకు, పెబ్బేరు లోని కన్వెన్షన్ లో జరగగా దేవరకద్ర శాసనసభ్యులుమధుసూదన్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మదనపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్, పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి,కొత్తకోట మాజీ జెడ్పిటిసి బాబు,జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రంజిత్ కుమార్,చర్లపల్లి మాజీసర్పంచ్ శేఖర్ రెడ్డి, పెబ్బేరు మండల సీనియర్ నాయకులు సత్యా నారాయణ రెడ్డి, ఆశన్న నాయుడు, టౌన్ ఉపధ్యక్షులు గంధం సునీల్ కుమార్, పెబ్బేరు టౌన్ నాయకులు రాజు, బాలరాజు యాదవ్ ఉత్తమ్, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లోపాఠశాల సందర్శన

**టీ మీడియా, జులై 22, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో 4వార్డులో నర్సింగాయపల్లి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్యుఐ నాయకులు ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది . పాఠశాలలో ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

# మద్యం మాఫియా మాయాజాలం

(మొదటిపేజీ తరువాయి...)

స్టేట్‌మెంట్లను సిట్ సేకరించింది. అహ్మదాబాద్‌లో బీఆర్ఆర్ ఉద్యోగ్ లిమిటెడ్ సంస్థ నమోదైంది. కార్యాలయ చిరునామాను గుర్తించినా మూడేళ్ల నుంచీ సీజ్ చేసి ఉంది. వాగ్నెర్ షిప్పింగ్, శ్రీజి ఇన్ఫోటెక్ సంస్థల్ని ముంబయి, థానెలో నమోదు చేసినట్లు చూపినా తప్పుడు చిరునామాలుగా తేలింది.

**ఒక్కో కంపెనీకి రూ.10,000 వసూలు**

సిట్ గుర్తించిన 17 డొల్ల కంపెనీల్లో ఏడింటిని జైప్రకాశ్ జోషి అనే కంపెనీ సెక్రటరీ సిఫారసు చేశారు. డైరెక్టర్లు, చిరునామాల వివరాలను పరిశీలించకుండానే క్రిపటి ఎంటర్ ప్రైజెస్, మలిస్కా గోల్డ్ అండ్ జ్యువెలరీ, న్యూమౌంట్ గోల్డ్ జ్యువెలరీ, క్రేజ్‌కింగ్ ఎంటర్‌ప్రైజెస్, కేరాజ్ ఎంటర్‌ప్రైజెస్, కియా లైట్ మల్టీ వెంచర్స్, ట్రిఫెర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థలను రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ కి జైప్రకాశ్ పంపారు. ముంబయికి చెందిన సుషాంత్ అలియాస్ ఆషిష్ అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ కోసం 7 కంపెనీల కేవైసీ పత్రాలు తెచ్చి ఇవ్వగా ఒక్కో కంపెనీకి రూ.10,000 చొప్పున వసూలు చేసినట్లు ప్రకాశ్ జోషి సిట్‌కు తెలిపారు.హరనాథరామ్ అనే మరో కంపెనీ సెక్రటరీ ధనుంజయ్ తివారీ అనే వ్యక్తి ఇచ్చిన పత్రాల ఆధారంగా ఓల్విక్ మల్టీ వెంచర్‌ను రిజిస్ట్రేషన్ కోసం సిఫారసు చేశారు. డైరెక్టర్లు, కార్యాలయ చిరునామాను పరిశీలించలేదు ఒక్కో వ్యక్తికి రూ.5000 నుంచి రూ.15,000 ఇచ్చి ఆధార్, పాన్ కార్డులను మాఫియా కొన్నది. అమ్మినవారినే కంపెనీ డైరెక్టర్లుగా మార్చింది. 12 మందికి సంబంధించి సిట్ విచారణ చేయగా ఏడుగురి చిరునామాలు తప్పు. మిగిలిన వారిలో కొందరు ఆధార్, పాన్‌కార్డులను ఎవరికీ ఇవ్వలేదన్నారు. కేరాజ్ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్లుగా ఉన్న రాజేశ్, శంబులాల్‌ను సిట్ విచారించగా ముంబయిలో రూ.15 వేలకు తమ ఆధార్, పాన్‌కార్డుల్ని అమ్మినట్లు చెప్పారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎలా

(మొదటిపేజీ తరువాయి...)

సభ్యులు, లోక్‌సభలోని 543 మంది సభ్యులు ఇందులో భాగం అవుతారు. రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు కూడా ఓటు వేస్తారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఒక ప్రత్యేక పద్ధతిలో జరుగుతుంది. దీనికి 'అనుపాత ప్రాతినిధ్య పద్ధతి' వర్తిస్తుంది. దీనిని ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ సిస్టమ్ అని కూడా అంటారు. ఓటింగ్ సమయంలో ప్రతి ఒక్కరు ఒకే ఓటు వేయాలి, కానీ తమ ప్రాధాన్యతను తెలపాలి. బ్యాలెట్ పేపర్‌పై తమ మొదటి ప్రాధాన్యతను 1 నంబర్, ఆ తర్వాత 2 నంబర్ ఇలా ప్రాధాన్యతను గుర్తించాలి.

**ఓట్ల లెక్కింపు ఎలా?**

ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉంది. ఇందులో కోటా నిర్ణయిస్తారు. సమాచారం ప్రకారం, ఓటు వేసిన సభ్యుల సంఖ్యను రెండుగా విభజిస్తారు. ఆ తర్వాత దానికి 1 కలుపుతారు. ఉదాహరణకు, ఉపరాష్ట్రపతి ఎన్నిక సమయంలో 798 మంది ఎంపీలు ఓటు వేశారు అనుకుందాం. దీన్ని 2 తో భాగించండి: 399. ఇప్పుడు దీనికి 1 కలుపితే 400 వస్తుంది. ఎన్నిక గెలవాలంటే ఒక అభ్యర్థికి 394 ఓట్లు రావడం తప్పనిసరి. ఓటింగ్ తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇందులో మొదటి ప్రాధాన్యత అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయో చూస్తారు. అతనికి నిర్ణీత ఓట్లకు సమానంగా, లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు వస్తే, అతన్ని విజేతగా ప్రకటిస్తారు.ఫలితం రాకుంటే ఈ ప్రక్రియను కొనసాగిస్తారు. అప్పుడు అతి తక్కువ ఓట్లు పొందిన అభ్యర్థిని ఎన్నిక పోటీ నుండి తొలగిస్తారు. కానీ అతనికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన ఓట్లలో, రెండవ ప్రాధాన్యత ఎవరికి ఇచ్చారో చూస్తారు. ఆ తర్వాత రెండవ ప్రాధాన్యత ఓట్లను ఇతర అభ్యర్థుల ఖాతాలకు బదిలీ చేస్తారు. ఈ ఓట్లను బదిలీ చేసిన తర్వాత ఒక అభ్యర్థి ఓట్లు కోటా సంఖ్యకు సమానంగా లేదా అంతకంటే ఎక్కువ అయితే, ఆ అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. ఒక అభ్యర్థికి కోటాకు సమానమైన ఓట్లు వచ్చేవరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

## వన మహోత్సవ నిర్వహించిన ఎక్సైజ్ ఎస్ఐ

**టీ మీడియా,జూలై 22, గోదావరిఖని :**




పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం గుడిపల్లి గ్రామంలో చెరువు కట్ట వద్ద వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా, ఖర్జూర మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన తన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి ఏపీఓ కొమురయ్య,పంచాయతీ కార్యదర్శి సంతోష్ లతొ గీతా కార్మికులతో కలిసి, మొక్కలు నాటడం జరిగిందని రామగుండం ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఒ కొమురయ్య,పంచాయతీ కార్యదర్శి సంతోష్, గుడిపల్లి గౌడ సంఘం ప్రెసిడెంట్ లింగయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్,అంజయ్య గౌడ్,మల్లేష్ గౌడ్,అన్వేష్ గౌడ్,ఎక్సైజ్ సిబ్బంది ప్రసాద్,ఖదీర్,శ్రావణ్, రాజు,రాజ్ కుమార్,గీత పాల్గొన్నారు.